కథానిక:

# బ్రతుకు నేర్పిన మనిషి

రచన: మాడుగుల రామకృష్ణ

ఎండతీవ్రత తగ్గిందిక్రమంగా మాయమవుతోంది. రివ్వున చల్లనిగాలి వీచింది రోడ్డుమీద నడుస్తున్న జనానికి కొంతరిలీఫ్ కలిగినట్టయింది. కార్లలో, రిక్షాలలో, జంటలుజంటలుగా పోతున్న మనుష్యులను చూస్తూ నడుస్తున్నాడు సుధాకర్. సందుమలుపులో "నవభారత్ విలాస్" తాటికాయలంత అక్షరాలతో ఆహ్వానిస్తున్నట్లుకనిపించింది హోటల్ని చూసేప్పటికి కడుపుకరకరలాడింది జేబుతడిమి చూసుకున్నాడు "ఫరవాలేదు, ఈ పూటకుఎట్లాగో కాఫీకన్నాడబ్బులున్నాయి." వెళ్ళి కూర్చుని కాఫీఆర్డరిచ్చాడు కాఫీ త్రాగిన తరువాత బిల్లు చెల్లించి బైటపడ్డాడు ఇంతలో స్నేహితుడు సుబ్బారావుకనిపించాడు ఇద్దరూ కాస్సేపు తమ నిరుద్యోగపర్వాన్ని చర్చించుకొని బయటపడ్డారు

ఆలోచిస్తున్నాడు సుధాకర్ హుఁ! పాపం సుబ్బారావుకూడా తనలాగే నిరుద్యోగి, ఇద్దరూకలిసి ఎన్నో ఉద్యోగాలకి ప్రయత్నించేవారు కాని లాభంలేదు డిగ్రీచేత బుచ్చుకుని తిరిగినా ఒక్కఉద్యోగమన్నా రాలేదు- ఛి...ఛి వెధవ బ్రతుకు- విసిగి వేసారిచివరకు చద్దామనుకున్నాడు- కానీ ఇన్నేళ్ళు పెంచిపెద్దచేసిన అమ్మా, అక్కయ్యా, తనేదో ఉద్ధరిస్తాడు అనుకుంటున్న తమ్ముడూ, చెల్లెలూ కళ్ళముందు కనబడ్డారు- దాంతో పిరికివాడై పోయాడు అతను- ఇంతటిభాగ్యనగరంలో తనలాగా తిరుగుతున్న నిరుద్యోగులెందరో? చివరకు 'మిల్టన్' చెప్పినట్లు ట్రై అండ్ ట్రై...అన్నట్లు ఇంకా చిన్నఆశతో తిరుగుతున్నాడు

నడుస్తున్న అతని కాళ్ళు ఆగాయి- ఎదురుగా పేరడైజ్ థియేటర్— ఆరోజే ఏదో క్రొత్త పిక్చర్ రిలీజ్-డే లాగాఉంది- జన ఒకళ్ళనొకళ్ళు ఎగదోసుకుంటూ పెద్ద గుంపుగానిలబడ్డారు- చొక్కాలు చిరిగినా టిక్కెట్లు సాధించామన్న విజయగర్వంతో లోపలకువెళ్ళాలని ఆశపడుతున్నారు కొందరు- ఇంతలో ఎదురుగా రిక్షా ఆగింది—అందులోంచి ఏభై ఏళ్లవ్యక్తి క్రిందకిదిగాడు—రిక్షావాడికి డబ్బులిచ్చి తీవిగా బుకింగ్ దగ్గరకువెళ్లాడు— జనం ఉధృతంగాతోసుకుంటున్నారు- తను కూడా వాళ్ళదగ్గరకెళ్ళినిలబడ్డాడు దర్జాగా 'క్యూ'లో దూరబోయాడు— ముందున్నజనంతోయటంతో వెనుకనున్నవాళ్ళుక్రిందపడ్డారు- వెనకవాళ్ళుముందు, ముందువాళ్ళు వెనకగుంపుగాచేరారు- కాస్సేపటికి ఆరంగంలోంచి బాబోయ్... బాబోయ్! నాపర్సు ..నాపర్సు అన్న కేకలు విన్పించాయి- వెంటనే "దొంగ...దొంగ... పట్టుకోండి" అని ఎవరో అరిచారు

జనంలోంచిగోలపెడుతూ రిక్షాలోదిగినవ్యక్తి పెద్దగాకేకలు పెడుతూ ఏడవడంమొదలుపెట్టాడు- జనం చుట్టూచేరి వివరాలుసేకరిస్తున్నారు

ఆ రిక్షాలో దిగినవ్యక్తిది ఈ పూకాబదుట- గుంటూరు ప్రక్కన ఏదో పల్లెటూరట-ఈ ఊళ్ళో ఏదో పనుండివచ్చి, సినిమా చూసిపోదామని వచ్చాడట- రిక్షాలో దిగిన వ్యక్తిఘోరంగా తలబాదుకుని ఏడుస్తున్నాడు- తన జేబులో పర్సులో వెయ్యిరూపాలు ఉన్నాయిట- అవికాస్తాపోయాయని గుండెలవిసేలా ఏడుస్తున్నాడు- జనం ఒక్కొక్కరే సానుభూతిచూపటం మొదలెట్టారు- ఎవరోవ్యక్తి ముందుకు వచ్చి "కనీసం మీఊరుకు వెళ్ళేందుకైనా ఏమైనా డబ్బులున్నాయా" అనిఅడిగాడు

తనదగ్గర చిల్లిపైసయినా లేదని, ఇంటికెళ్ళి తన వాళ్ళకెలా సమాధానం చెప్పాలని అతడు గుండెలు బాదుకోవటం మొదలు పెట్టాడు- సరేననిఅంటూ అందరూ కలిసి ఏకగ్రీవంగా ఒకనిర్ణయానికి వచ్చారు- అందరూకలిసి కొంత మొత్తం పోగుచేసి అయనకివ్వాలని— క్షణాలమీద వాలంటీర్లు బయలుదేరారు- అంతాకలిసి ఓ అరగంటతర్వాత కొంతడబ్బుపోగుచేసి లెక్కపెట్టారు- ఫరవాలేదు- ఓ ఏభైరూపాయిలు లెక్కతేలింది-

[తరువాయి 21వ పుటలో]

## బ్రతుకు నేర్పిన..

[7 వ పుటనుండి]

అయిదారు రూపాయలు ఆ వ్యక్తి చేతిలో పెట్టి జాగ్రత్తగా అయన్ని ఊరు వెళ్ళమని సాగనంపారు. ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. కొంతమంది జనం పోయి అక్కడ గుంపులుగా మాట్లాడుకోసాగారు. అందులోంచి ఒకాయన గంభీరంగా ఉపన్యాసం ఇవ్వడం మొదలుపెట్టాడు. చిన్న చిన్న దొంగతనాలనుంచి అంతర్జాతీయ ఘరానా దొంగలు, హత్యలు, రాజకీయాలలోకి దిగారు. పోగయిన జనం కొంతసేపటికి మెల్లగా ఎవరికి వాళ్లు సర్దుకొన్నారు. క్రమంగా చీకటి బాగా అలుముకుంది. దీపాలు వెలిగాయి. ఇంతసేపట్నుంచీ ఇదంతా గమనిస్తూ నిలబడ్డాడు సుధాకర్. జరిగిన సంఘటన అతని కళ్ళముందు సినిమా రీలులా కదిలింది. చూస్తుండగానే ఎంత ఘోరం జరిగింది. మనిషి కన్ను మూసి తెరిచేలోగా ఎన్నో పనులు చకచకా జరిగిపోతున్నాయి. ఆలోచిస్తూ మెల్లగా నడవటం మొదలుపెట్టాడు. పాపం... ఆ పల్లెటూరి వ్యక్తి వెయ్యి రూపాయిలు పోగొట్టుకున్నాడు. డబ్బు సంపాదించాలని ఒకరు తాపత్రయపడితే ఆ డబ్బును వినియోగం చేసుకోలేక మరికొందరు బాధపడుతున్నారు.

ఆలోచనలతో నడుస్తున్న అతనికి బ్రేక్ పడ్డట్లయింది. పక్కనున్న చీకటి సందులో ఎవరో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు ఒక వ్యక్తిని క్రిందపడేసి కొడుతున్నారు. ఆ వ్యక్తి అసహాయుడయినట్టు అరుస్తున్నాడు. సుధాకర్ ఆ సందులోకి పరుగుతీశాడు. ఆ కొడుతున్న వ్యక్తులు సుధాకర్‌ను చూసి పరుగుదీశారు. క్రింద పడిన ఆ వ్యక్తిని లేవదీసి వీధి దగ్గరకు తీసుకొచ్చాడు. స్ట్రీట్ లైట్ కాంతిలో ఆ వ్యక్తిని చూసి ఆశ్చర్యపడిపోయాడు సుధాకర్.

అతను ఇందాక సినిమా థియేటర్ దగ్గర డబ్బు పోగొట్టుకున్న ఆసామి

"మీరా! మీరింకా ఊరు వెళ్లలేదా? ఆశ్చర్యపోతూ అడిగాడు సుధాకర్

వెళ్ళవలసిన లేదు బాబు మా ఊరు ఇదే." ఆ వ్యక్తి సమాధానంతో దెబ్బతిన్నట్లయ్యాడు సుధాకర్

అవును బాబూ? ఇందాక సినిమా హాలు దగ్గర చెప్పినదంతా అబద్ధం బ్రతుకుకోసం ఆడిన నాటకం- పదిమందిని వంచించి డబ్బులు పోగుచేసుకుంటున్నాం.

చావటానికి ధైర్యం చాలక ఉన్న నీతిని అమ్ముకొని నీచమయిన బ్రతుకు బతుకుతున్నాం- చూశావుగా బాబూ- ఆ బ్రతుకుతోను చితమయిన బాధలు— మనిషి బ్రతుకుకు ఒక విలువలేని ఈ కాలంలో నాలాంటి వేషాలు మార్చేవాళ్లు ఈ లోకంలో చాలామంది ఉన్నారు" ఆవేదనతో బొంగురుపోయిన కంఠంతో అన్నాడా వ్యక్తి

"మిమ్మల్ని చూస్తుంటే కాస్తో కూస్తో సంస్కారవంతుల్లా ఉన్నారు- ఇలాంటి బ్రతుకు బ్రతకటానికి మీకు భయం కలగటంలా? సుధాకర్ ప్రశ్నించాడు

భయం...హుఁ! ఉన్న కుటుంబాన్ని, కన్నబిడ్డల్ని పోషించటానికి చివరకి వృత్తి కన్న ఇంకేమీ దొరకలేదు బాబూ! నువ్వన్నట్టు మొదట్లో ఈ పని చెయ్యటానికి, అభిమానం, ఆత్మగౌరవం, భయం అన్నీ ముందుకొచ్చాయి- నా మనస్సు ఒప్పలేదు- కాని...కాని ఇంటికి వెడితే మంచానబడ్డ తల్లి, రోగిష్టి భార్య ఆకలంటూ ఏడ్చే పిల్లలు... వాళ్ళ దైన్యవదనాలను చూసేసరికి నా హృదయం నీరయ్యేది- అప్పుడు ...ఇందాక చెప్పానే అభిమానం, ఆత్మగౌరవం భయం అని అవి కళ్ళ ముందుకు రాకుండా పటాపంచలయ్యాయి- కాని చేతగాని అసమర్థుడిలా ఈ లోకంలో బ్రతకటం కన్నా చావే నయమనుకున్నాడు— కాని కుటుంబానికున్న ఒక ఆధారం పోతే నీలాగే నాకూ ఒక కొడుకున్నాడు బాబూ. బియ్యే పట్టాను చేతపట్టుకు తిరుగుతున్నాడు- ఇంత సంసారాన్ని పోషించటానికి అర్థాలితో కలిసినా రోజుకు పదిరూపాయలు కావా అందుకే చివరకు తెగించి ఈ వృత్తిని మొదలుపెట్టాను- కాని ఎక్కడో ఒకచోట అపజయం తప్పదు. అఁ! ఇంతకీ నువ్వేం చేస్తున్నావ్ బాబూ

'ప్రస్తుతం మీ కొడుకున్న పరిస్థితుల్లోనే నేనూ ఉన్నాను ఉన్న డిగ్రీతో దేశం చుట్టూ తిరుగుతున్నాను'

అలాగా బాబూ- వెళ్ళొస్తాను— కాని వెళ్ళే ముందు ఒక మాట, ఈ లోకంలో మనిషిగా పుట్టుటయే ఒక నేరం పుట్టినా మనిషిగా బ్రతకటం చాలా కష్టం కాని బ్రతక నేర్చుకోవాలి బాధల్ని, బాధ్యతల్ని అవతలకు నెట్టి ధైర్యంగా ముందుకుపోవటమే వివేకవంతుల లక్షణం కనక బ్రతకటం నేర్చుకో బాబు వస్తాను అంటూ వెళ్లిపోయాడా వ్యక్తి. ఎదురుగా జాతిపిత గాంధీ బొమ్మ చూస్తూ 'ఇదే నువ్వు కలలుగన్న రామరాజ్యం" అంటూ ఆవేదనతో ముందుకు సాగిపోయాడు సుధాకర్. బాపూ తనకేమీ తెలియదన్నట్లు అలాగే బోసిగా నవ్వుతున్నాడు.

***